ప్రజల మాట ప్రగతి బాట

జూబ్లీహిల్స్ నియోజకవర్గం

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యలు పరిష్కరించా..
- కారు గుర్తుకు ఓటువేసి గెలిపించండి..
- జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

వెంగళరావునగర్, నవంబర్ 5 : నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించానని జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. ఆదివారం రహ్మత్‌నగర్ డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్, కార్మికనగర్, బ్రహ్మశంకర్‌నగర్, ఓంనగర్, ఎన్ఎస్‌సీబీ నగర్, నవీన్‌నగర్‌లలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పనితీరును గమనించాలని..చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చేశాను..మరోసారి అవకాశం కల్పించి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని..ప్రతి గల్లీలో గులాబీమయంతో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటేసి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఓటర్లను కోరారు. ప్రజలు హారతులు ఇచ్చి స్వాగతిస్తున్నారని..ఇదే బీఆర్ఎస్ పాలన పట్ల ప్రజలకు ఉన్న ఆదరణకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, నాయకులు నజీర్, బషీర్, రవిశంకర్, చోటు, విజయ్ గౌడ్, వెంకటేశ్‌గౌడ్, బల్వన్‌సింగ్, సమీనా, రమాదేవి, సురేందర్, బస్వప్ప, రవి, రాములు, అబ్బయ్య, వీరయ్య, నందు, శివ, ఆనంద్, జగన్, రాజు, సంజయ్‌రావు, రాధాకృష్ణ, షరీఫ్, అతిక్, రహీం ఖాన్, హైమద్, గని, జబ్బార్, హర్షద్, నాగరాజ్, ధనుజ, స్రవంతి, రవిశంకర్, బస్తీ నాయకులు, డివిజన్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.


రహ్మత్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్


ఎన్నికల ప్రచారంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి, బీఆర్ఎస్ నేతలు

## ఇంటింటికి గులాబీ సేన..

### మాగంటికి మద్దతుగా గడప గడపకు ప్రచారం


సాయిబాబానగర్‌లో ఎమ్మెల్యే మాగంటికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఎర్రగడ్డ, నవంబర్ 5: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, మాగంటి గోపీనాథ్ నియోజకర్గంలో ఓవైపు ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.. మరోవైపు.. బీఆర్ఎస్ శ్రేణులు సైతం మాగంటికి మద్దతుగా జోరుగా.. హుషారుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం బోరబండ డివిజన్‌లో ఏ వీధిలో చూసినా గులాబీ సేన సైన్యంలా పని చేస్తూ గడప గడపకు వెళ్లి ప్రతి ఓటరును కలిసి.. మాగంటి అఖండ విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు. అడగకుండానే లెక్కలేనన్ని వరాలను ప్రసాదిస్తున్న కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యతను తీసుకోవాలని సూచించారు. డివిజన్‌లోని సాయిబాబానగర్‌లో అయితే ప్రచారంలో మహిళలు సైతం పాల్గొని ముందుకు సాగడం కన్పించింది. పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు ప్రచారంలో పాల్గొనడంతో బస్తీలోని వీధులన్నీ గులాబీమయంగా మారాయి. ఈ ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ సీనియర్ నేత విజయ్‌కుమార్, రమేశ్‌నాయక్, మధుసూదన్, దేవమణి, పెద్దిరాజు, అమ్ములు, అలివేలు, అనుపమ, రాములు, మహేశ్వరి, నవీన్, పవన్, సుధాకర్, భాను, సాయి, వెంకటాద్రి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇక డివిజన్‌లోని రాజ్‌నగర్, వీకర్‌సెక్షన్, సైట్–2, స్వరాజ్‌నగర్, బంజారానగర్, బాబా సైలానీనగర్ ,తదితర బస్తీల్లో కూడా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

## గంజాయి సేవించవద్దన్నందుకు దాడి

వెంగళరావునగర్, నవంబర్ 5 : గంజాయి సేవించవద్దన్నందుకు దాడికి పాల్పడిన సంఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రహ్మత్‌నగర్ వీడియోగల్లీకి చెందిన సర్ఫరాజ్ అదే ప్రాంతంలో శనివారం గంజాయి సేవిస్తుండగా..మన్నె ఆనంద్ వారించాడు. బహిరంగ ప్రదేశంలో గంజాయి సేవించవద్దని ఆనంద్ అతన్ని కోరాడు. దాంతో కోపంతో రగిలిపోయిన సర్ఫరాజ్ కర్రతో అతడిపై దాడికి పాల్పడ్డాడు. గంజాయి సేవిస్తూ గతంలో కూడా పలుమార్లు దాడులకు పాల్పడ్డాడని..చంపేస్తానంటూ వెంబడించి మరీ దాడికి దిగాడని బాధితుడు వాపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటు ప్రాధాన్యతపై కరపత్రాలు పంపిణీ..


ఇంటి తలుపుపై పోలింగ్ స్టిక్కర్ వేస్తున్న పనులను పరిశీలిస్తున్న ఏఈఆర్ఓ, ఏసీపీ రాణి, ఏఈ సావిత్రి

జూబ్లీహిల్స్, నవంబర్ 5 : అర్హులందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జూబ్లీహిల్స్ ఏఈఆర్ఓ, ఏసీపీ రాణి పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఓటు ప్రాధాన్యతపై ఇంటింటి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంటమాలజీ ఏఈ సావిత్రితో కలిసి ఓటర్లకు కరపత్రాలు పంచుతూ ఇంటి తలుపులు, గోడలపై పోలింగ్ అవగాహన స్టిక్కర్లు వేసే పనులను పర్యవేక్షించారు.

## పోలింగ్ స్టేషన్లలో 43 ర్యాంప్‌ల నిర్మాణం


ర్యాంప్‌లను పరిశీలిస్తున్న ఏఈ అవినాష్

జూబ్లీహిల్స్,నవంబర్5 : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పోలింగ్ బూత్‌లలో ర్యాంప్‌ల నిర్మాణం పూర్తయినట్లు ఈఈ రాజ్‌కుమార్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో సీనియర్ సిటిజన్స్, పీడబ్ల్యూడీ ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్ స్టేషన్లలో వీల్ చైర్‌లలో వారిని తరలించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ర్యాంప్‌ల నిర్మా ణం చేపడుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 329 పోలింగ్ స్టేషన్‌లు ఉండగా వృద్ధులు, దివ్యాంగులు లోపలికి ప్రవేశించేందుకు 43 పోలింగ్ బూత్‌లలో ర్యాంప్‌ల నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఆదివారం ఈఈ రాజ్‌కుమార్ ఆదేశాలతో ఏఈ అవినాష్ ర్యాంప్‌లను పరిశీలించారు.


షేక్‌పేట్ డివిజన్ సత్వ మాగ్నస్ అపార్టుమెంట్ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి

## విద్యార్థులకు బహుమతులు అందజేత

షేక్‌పేట్, నవంబర్ 5 : సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ అన్నారు. ఆదివారం షేక్‌పేట్ డివిజన్‌లో సత్వ మాగ్నస్ అపార్టుమెంట్‌లో నిర్వహించిన బుక్ రీడర్ కార్యక్రమానికి ఎమ్మెల్యే అభ్యర్థి మా గంటి గోపీనాథ్ ముఖ్యఅతిథిగావిచ్చేసి విద్యార్థులకు బహుమతులను అందించారు. అనంతరం అపార్టుమెంట్ ఆవరణలో మొక్కలను నాటారు. అపా ర్టుమెంట్ అధ్యక్షులు వినాయకరావు, ఫహీమ్, ఖాజా, నీలేష్, విఠలానీ, షేక్ రమీజ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు దుర్గం ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఖర్చులపై ఎన్నికల సంఘం 'షాడో'..

### నామినేషన్లకు 3 కార్లు.. ఐదుగురు మనుషులకు అనుమతి..

### పోలింగ్‌కు రెండు రోజుల ముందు వరకు ప్రచారం..

### జూబ్లీహిల్స్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవి



జూబ్లీహిల్స్, నవంబర్ 5 : అభ్యర్థుల ఖర్చులపై ఎన్నికల సంఘం పూర్తిస్థాయి నిఘా పెట్టనుంది. ఎన్నికల నియమావళి ప్రకారం అభ్యర్థులు ఖర్చుచేసే ప్రతీ పైసా ఎన్నికల అధికారులు లెక్కించనున్నారు. ఇందుకుగానూ ఒక్కో అభ్యర్థికి షాడో బుక్‌లో లెక్కలు రాయనున్నట్లు జూబ్లీహిల్స్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి టి.రవి వెల్లడించారు. అభ్యర్థులు ప్రచారానికి వినియోగించే కరపత్రం నుంచి ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ప్రచారంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

*నామినేషన్లకు 3 కార్లు.. ఐదుగురికి అనుమతి*

నామినేషన్లు వేసే అభ్యర్థులు రిటర్నింగ్ కార్యాలయం ప్రాంగణంలోకి మందీ మార్బలంతో రావడానికి అవకాశం ఉండదు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితో 3 కార్లతో పాటు ఐదుగురు మనుషులకు ప్రవేశం ఉంటుందని ఆర్వో రవి వెల్లడించారు. ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్లు స్వీకరిస్తామని వెల్లడించారు. అంతేకాక అభ్యర్థుల ప్రతి కదలికలపై సీసీ కెమెరాలు, ఫొటో.. వీడియో కెమెరాలతో నిఘా పెట్టనున్నట్లు తెలిపారు.

*నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు*

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసే అభ్యర్థులు పోలింగ్ కు రెండు రోజుల ముందు వరకు ప్రచారం చేసుకోవచ్చని ఎన్నికల రిటర్నింగ్ అధికారి టి.రవి వెల్లడించారు. ప్రతి రోజు పది గంటల వరకు ప్రచారం చేసుకోవచ్చని.. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

*జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఒక నామినేషన్..*

కాగా.. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఇప్పటివరకు ఒక నామినేషన్ దాఖలయింది. ప్రధాన పార్టీల నుంచి ఇప్పటి వరకు ఎవరూ నామినేషన్ వేయలేదు. స్వతంత్ర అభ్యర్థి సూదిరెడ్డి శివశంకర్ రెడ్డి మొదటి నామినేషన్ దాఖలు చేశారు.